RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 275 పేజీలు : 7 వెల: రూ : 2 గురువారం, 23 - ఫిబ్రవరి 2024

# వేసవిలో నీటి సమస్యలపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి



హైదరాబాద్, ఫిబ్రవరి 22, వాస్తవ తెలంగాణ న్యూస్: వేసవి కాలంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని, ఇందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాభావంతో జలాశయాలు డెడ్‌స్టోరేజీకి చేరుకున్న నేపథ్యంలో తాగు నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి సాగు నీరు,పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖల అధికారులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్రంలో జలాశయాల్లో నీటి నిల్వలు, తాగు నీటికి అవసరమైన నీటి పరిమాణంపై అధికారులు గణాంకాలు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ నగరాలు/పట్టణాలు, పల్లెలు,తండాలు, గూడాలు, ఎస్సీ కాలనీలు అనే తేడా లేకుండా ప్రతి నివాస ప్రాంతానికి తాగు నీరు అందేలా సాగు నీరు, పట్టణాభివృద్ధి, పురపాలక, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా శాఖలకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తాగు నీటి కోసమంటూ నాగార్జున సాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ 9 టీఎంసీలకుపైగా నీరు తీసుకుపోతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అంత పెద్ద మొత్తంలో తాగు నీరు ఎక్కడ వినియోగిస్తున్నారని, సరైన గణాంకాలు తీసుకొని ఇతర అవసరాలకు నీరు తీసుకుపోకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి తాగు నీటి జలాలు తీసుకోవాలంటే కృష్ణా నది యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) లేఖ రాయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఎంత నీరు అవసరమో సమగ్రంగా సమీక్షించి వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని ముఖ్యమంత్రి సూచించారు. గతంలో ఏప్రిల్ నెలాఖరు, మే నెలలో వచ్చిన వర్షాలతో జూరాలకు నీరు రావడంతో ఇబ్బంది రాలేదని, లేకుంటే నారాయణపూర్ జలాశయం నీరు విడుదల కోరుతూ కర్ణాటకను అభ్యర్థించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. గతంలో ఎప్పుడైనా అలా తీసుకున్నారా అని ముఖ్యమంత్రి ప్రశ్నించగా మూడేళ్ల క్రితం తీసుకున్నామని తెలిపారు. అయితే దానిని చివరి అవకాశంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ముందుగా కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సూచించారు. నూతన పథకాలు వచ్చిన తర్వాత గతంలో ఉన్న అనేక నీటి వనరులను వదిలేశారని, ప్రస్తుతం వాటిని వినియోగంలోకి తెచ్చే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈసందర్భంగా కాగ్నా నదిని ముఖ్యమంత్రి ఉదాహరించారు. కాగ్నా నుంచి తాండూర్, కొడంగల్ నియోజకవర్గాలకు నీరు వినియోగించుకునే అవకాశం ఉందని, మిషన్ భగీరథ వచ్చిన తర్వాత దానిని వదిలేశారని, అటువంటివి రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఉంటాయని వాటిని వినియోగించుకోవాలన్నారు.అలాగే అవసరమైన చోట తాగు నీటి బోర్లు, బావులు, మోటార్లకు మరమ్మతులు చేయించాలని, ఇందుకు ఎమ్మెల్యేలకు కేటాయించిన ఏసీడీపీ నిధుల నుంచి రూ.కోటి, అవసరమైతే అంతకన్నా ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. తాను ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించినప్పుడు అనేక గ్రామాల్లో తాగు నీటి సరఫరా లేదని, మిషన్ భగీరథ ద్వారా 99 శాతం ఇళ్లకు నీళ్లు ఇచ్చామని గత ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు ఇచ్చినందునే జల్ జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి నిధులు రావడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. గొప్పలకు పోయి తప్పుడు నివేదికలు ఇవ్వవద్దని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవ నివేదికలు కేంద్రానికి పంపించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జులై నెలాఖరు వరకు ఎక్కడ తాగు నీటి సమస్య తలెత్తకుండా చూసేందుకు ఆయా జిల్లాల్లో ఉన్న నీటి వనరులు, అవసరమైన తాగు నీటి పరిమాణం, సమస్యలు అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్లతో రెండు రోజుల్లో సమీక్ష నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈసందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలో సిబ్బందికి వేతనాలు ఇవ్వడం లేదనే వార్తలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. గత రెండేళ్లుగా జీతాలు ఇవ్వడం లేదని అధికారులు తెలిపారు. వేతన బకాయిలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయి సిబ్బందికి వేతనాలు అందేలా ఆర్థిక శాఖ నుంచి నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. తాము నిధులు విడుదల చేస్తామని వాటిని బడా బాబులకు ఇవ్వకుండా క్షేత్ర స్థాయి సిబ్బందికి అందేలా చూడాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.

## రాజశ్యామల యాగంలో పాల్గొన్న జగన్



హైదరాబాద్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ):ఏపీ సీఎం వైఎస్ జగన్ విశాఖ పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం శారదా పీఠం వార్షికోత్సవంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రాజశ్యామల యాగ పూర్ణాహుతిలో పాల్గొన్నారు. పీఠాధిపతి స్వామి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులు తీసుకున్నారు.

## రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొంటా : అఖిలేష్ యాదవ్



వాస్తవ తెలంగాణ న్యూస్: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో ఎస్పీ-కాంగ్రెస్ పొత్తు ఖరారైన నేపథ్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో తాను పాల్గొంటానని ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ గురువారం ప్రకటించారు. ఆగ్రాలో జరిగే ర్యాలీకి అఖిలేష్ యాదవ్ హాజరవుతారని భావిస్తున్నారు.కాంగ్రెస్‌తో పొత్తు దిశగా తాము పలు దశల చర్చలు జరిపామని, పలు జాబితాలు పరిశీలించామని, ఇక సీట్ల సర్దుబాటు పూర్తవడంతో కాంగ్రెస్ యాత్రలో ఎస్పీ పాల్గొంటుందని అఖిలేష్ యాదవ్ వెల్లడించారు. ఇక రాహుల్ భారత్ జోడో న్యాయ్ యాత్ర రెండవ నెలలో ప్రవేశించింది. మోదీ సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను సమన్వయపరుస్తూ రాహుల్ యాత్ర సాగుతోంది.అయితే రాహుల్ యాత్ర సాగుతుండగానే పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో ఒంటరి పోరుకు సిద్ధమని ప్రకటించడం, బిహార్ సీఎం నితీష్ కు%ఝ%మార్ ఇండియా కూటమి నుంచి బయటపడి ఎన్డీయేకు చేరువవడం విపక్ష కూటమిలో కలకలం రేపింది. ఇక రాహుల్ జోడో న్యాయ్ యాత్ర బెంగాల్‌లో ప్రవేశించినా తనకు మర్యాదపూర్వకంగా తెలియచేయలేదని, తాను ఇండియా కూటమిలో ఉన్నా ఆహ్వానించలేదని దీదీ భగ్గుమన్నారు.

## హైలైట్స్

### రైతుల ఉద్యమం వేళ అన్నదాతలకు భారీ గిఫ్ట్ ప్రకటించిన ప్రధాని మోదీ



వాస్తవ తెలంగాణ న్యూస్: బీజేపీ ప్రభుత్వం ఆలయాలను మాత్రమే కాకుండా పేదలకు కోట్లాది ఇళ్లు నిర్మించినట్టు తెలిపారు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. సొంత రాష్ట్రం గుజరాత్‌లో సుడిగాలి పర్యటన చేసిన మోదీ.. పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అమూల్ డెయిరీ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరయ్యారు. వాలినాథ్ ఆలయంలో జరిగే పవిత్రోత్సవంలో పాల్గొన్నారు. ద్వారకలో దేశంలోనే అత్యంత పొడవైన సిగ్నేచర్ వంతెనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటనను పురస్కరించుకుని రాష్ట్రంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.ప్రధాని మోదీ తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో సుడిగాలి పర్యటన చేపట్టారు. లోక్‌సభ ఎన్నికల ముందు మెహసానాలో రూ .22,850 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. అమూల్ డెయిర్ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరయ్యారు మోదీ. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉ ందన్నారు మోదీ. గతంతో పోలిస్తే రైతుల సంక్షేమం కోసం అనేక కొత్త పథకాలను తీసుకొచ్చినట్టు తెలిపారు. రైతుల సమస్యలు ఏ విధంగా పరిష్కరిస్తారో తన ప్రసంగంలో వివరించారు. రైతుల ఆదాయం ఎలా పెరుగుతుందో వివరించే ప్రయత్నం చేశారు.నేడు దేశంలో మొత్తం పాల ఉత్పత్తుల టర్నోవర్ రూ. 10 లక్షల కోట్లకు పైమాటే అని మోదీ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా వరి, గోధుమలు, చెరకు కలిపి తయారు చేసిన ఉత్పత్తి మొత్తం టర్నోవర్ రూ.10 లక్షల కోట్లకు చేరడం లేదని అన్నారు. వరి, గోధుమలు, చెరకు పంటలతో రైతులు ఎదగవలసి ఉంటుందని మోదీ అభిప్రాయపడ్డారు. వ్యవసాయ ఆదాయం పెరగాలంటే పాల ఉత్పత్తి, పండ్లు, కూరగాయల ఉత్పత్తి, గుడ్ల ఉత్పత్తి తదితరాలపై దృష్టి సారించాలని మోదీ సూచించారు.మెహసానాలో భారీ రోడ్‌షో నిర్వహించారు మోదీ. బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. దివ్య రామమందిరం నిర్మాణం ఇప్పటికి కూడా కొందరు కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు మోదీ. తాము మందిరాలతో పాటు పేదల కోసం కోట్లాది ఇళ్లను నిర్మిస్తునట్టు తెలిపారు. గుజరాత్‌లో కూడా లక్షలాదిమంది పేదలకు ఉచితంగా ఇళ్లను నిర్మించినట్టు తెలిపారు. దేశంలో ఓవైపు మందిరాలను నిర్మిస్తున్నాం.. మరోవైపు కోట్లాదిమంది పేదలకు పక్కా ఇళ్లను నిర్మిస్తున్నాం. కొద్దిరోజుల క్రితమే గుజరాత్‌లో లక్షా 20 వేల మంది పేదలకు ఇళ్లు నిర్మించామని మోదీ తెలిపారు. దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ ఇస్తున్నామని, పేదల ఇళ్లలో వెలుగులు

### శ్రీవారి భక్తులకు గుడ్ న్యూస్, టీటీడీ ఆర్జిత సేవా టికెట్లు విడుదల



వాస్తవ తెలంగాణ న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో మే నెలకు సంబంధించి దర్శనం టికెట్లు, సేవలకు సంబంధించి వివిధ కోటాలను విడుదల చేస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రకటించింది. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాలు, సహస్రదీపాలంకర సేవా టికెట్లు ఈ రోజు ఉ దయం 10 గంటలకు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయి. వర్చువల్ సేవలు, స్లాట్ల కోసం మే కోటాను ఈ రోజు మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో విడుదల చేయనున్నారు. కాగా రేపు ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్ట్ టికెట్ల మే కోటా, 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ కోటా టోకెన్లను టీటీడీ అందుబాటులో ఉంచనుంది. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు తిరుమలకు వచ్చేందుకు వీలుగా ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో ఉచిత ప్రత్యేక దర్శన టోకెన్లను విడుదల చేయనున్నారు.మే నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను 24న ఉదయం 10 గంటలకు, తిరుమల, తిరుపతిలో వసతి గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో విడుదల చేయనున్నారు. శ్రీవారి సేవ, నవనిత సేవ, పరకామణి సేవకు సంబంధించిన కోటాలు 27న ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 12 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయి.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి





ఉప్పల్, ఫిబ్రవరి 22 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని నాచారం డివిజన్,ఎరుకల బస్తీ కాలనీకి సంబంధించిన సి. మైసమ్మ కుమార్తె సి జ్యోతి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని నాచారం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ. 1,60,000/- రూపాయలు మంజూరు చేయించి, గురువారం ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ లోని ఆయన నివాసంలో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి సహాయం కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి వెంటనే పరిశీలించి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రికి పరమేశ్వర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నాచారం డివిజన్ బండారం శ్రీకాంత్ గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ నూతనకంటి రాజు,జనరల్ సెక్రటరీ వర్కలా మహేష్ యాదవ్, అబ్రహం, గద్ద క్రాంతి, శ్రీనివాస్ రెడ్డి, మునీర్, ప్రవీణ్ చారి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా నిలిచిన ఉప్పల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ఉప్పల్, ఫిబ్రవరి 21 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ టెన్త్ డివిజన్ వినాయక నగర్ హరిజన బస్తీలో వడ్డేపల్లి నరసింహ గత ఆదివారం చనిపోవడం జరిగింది. కుటుంబ పెద్ద చనిపోవడంతో నిరుపేదల కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంతో బాధపడుతున్నారని తెలుసుకున్న ఉప్పల్ జిహెచ్ఎంసి వాకర్స్ అసోసియేషన్ బి టీం సభ్యులు అల్వాల నాగరాజు ముదిరాజ్, అన్య బాలకృష్ణ, గనేట్ ప్రకాష్, వెంకటేష్ బిల్డర్, శ్రీనివాస్, సురేష్, హౌసాపురం శ్రీనివాస్, పల్లెర్ల సతీష్ ల సహాయంతో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వినాయక నగర్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**కాప్రా, ఫిబ్రవరి 22 ( వాస్తవ తెలంగాణ న్యూస్ ):** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ లో గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి , స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డితో కలిసి డ్రైనేజ్ పైప్ లైన్ పనులను, సినియర్ సిటీజేన్ రూమ్స్ లను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సమస్యలు ఏమి ఉన్న పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సీనియర్ సిటిజల్లు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సీనియర్ సిటిజల్లు ఘనంగా సత్కరించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త



రామారావు ,సంబందిత జలమండలి అధికారులు ,కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ,సెక్రటరి నాగు ,రాంచందర్ గౌడ్ ,రహీమ్ ,షేర్ మణెమ్మ ,బాలరాజు ,శ్రీను తదితరులు పాల్గోన్నారు.

## జాలే వెంకట రత్నమ్మ భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి



ఉప్పల్, ఫిబ్రవరి 22 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ కు చెందిన జాలే శ్రీనివాస్ రావు జాలే తల్లి వేంకట రత్నమ్మ మృతి చెందారు. వెంకట రత్నమ్మ భౌతికకాయాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి, సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఉప్పల్లో 24న బీజేపీ విజయ సంకల్పయాత్ర

## - ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్

ఉప్పల్, ఫిబ్రవరి 22 (వాస్తవ తెలంగాణ) :ఉప్పల్లో 24న నిర్వహించే బీజేపీ విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ దేవసాని బాలచందర్ కోరారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలచందర్ మాట్లాడుతూ ఈనెల 24న ఉదయం 10 గంటలకు బీజేపీ విజయ సంకల్పయాత్ర బస్సు నాగోల్ బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ఉప్పల్ బీజేపీ నేతలు స్వాగతం పలికి ర్యాలీగా ఉప్పల్ రింగ్ రోడ్డు చేరుకుంటుందని, ఉప్పల్ రింగ్ రోడ్ లో ఆటో డ్రైవర్ల సమస్యలపై మాట్లాడుతారని తెలిపారు. ఈ బస్సు యాత్రలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ నాయకుడు ఈటల రాజేందర్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తో పాటు కేంద్ర, రాష్ట్ర ముఖ్య నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ విజయ సంకల్ప బస్సు యాత్ర ప్రారంభమై రామంతాపూర్ టీవీ స్టూడియో నల్ల పోచమ్మ దేవాలయం వద్ద కార్నర్ సమావేశంలో పాల్గొని అక్కడనుండి హబ్సిగూడ సీట్ నెంబర్ 8, నాచారంలో బస్సు యాత్ర కొనసాగుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తారని తెలిపారు. అనంతరం హెచ్ బి కాలనీలో బహిరంగ సభతో నియోజకవర్గంలో విజయ సంకల్పయాత్ర ముగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ గౌరిగె కృష్ణ, సెన్సార్ బోర్డు నెంబర్ మహంకాళి లక్ష్మణ్, రావుల బాలకృష్ణ గౌడ్, చిలుకానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గోనే శ్రీకాంత్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గోపాల్ గౌడ్ పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలిని సన్మానించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



కాప్రా, ఫిబ్రవరి 22 ( వాస్తవ తెలంగాణ ):ఏ ఎస్ రావు నగర్ డివిజన్ ,శ్రీనివాస్ నగర్ కాలనీ కి చేందిన మంజుల( ఎఫ్ ఎస్ఏ) జిహెచ్ఎంసీ పారిశుద్ధ కార్మికురాలు ,స్వచ్ఛ సర్వేక్షన్- 2023 లో భాగంగ ఆమెకు అవార్డు వచ్చింది ,అవార్డు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే ఆమెను సన్మానిచారు. అలాగే శ్రీనివాస నగర్ కాలనీ వారు అందరూకలిసి ఆమెకు రూ. 5,000/-వేల రూపాయలను బహుమానంగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,సంబందిత జలమండలి అధికారులు ,కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ,సెక్రటరి నాగు ,రాంచందర్ గౌడ్ ,రహీమ్ ,షేర్ మణెమ్మ ,బాలరాజు ,శ్రీను తదితరులు పాల్గోన్నారు.



# ఆలూరు నందు ఘనంగా వాలంటీర్లకు వందనం పురస్కారాల కార్యక్రమం







ఆలూరు ఫిబ్రవరి 22 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఎంపీపీ రంగమ్మ అధ్యక్షతన జడ్పీటిసి ఏరూరు శేఖర్, మరియు ఎంపీటీసీలు సమక్షంలో మండలం పరిధిలోని వాలంటీర్లకు వందనం పురస్కారాలు ప్రధానం చేశారు. ఏపీలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న వాలంటీర్లకు నగదు ప్రోత్సహకాలు, సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్రా అవార్డులను వాలంటీర్లకు ముఖ్య అతిథులుగా వచ్చినటువంటి ఆలూరు నియోజకవర్గం సమన్వయకర్త బూసినే వీరుపాక్షి. చేతులు మీదుగా వెండి పథకం, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ద్వేషించి వైసిపి సీనియర్ నాయకుడు మొలగవల్లి రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని వాలంటీర్ వ్యవస్థను ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఇతర రాష్ట్రాలలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందక అనేక ఇబ్బందులకు గురవుతుంటే మన రాష్ట్రంలో లబ్ధిదారుడి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న వాలంటీర్ వ్యవస్థ మరువలేనిది అని అన్నారు. గతంలో అవ్వ తాతలు వారికి వస్తున్న పెన్షన్ తీసుకోవాలంటే ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసేవారు అయితే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేను ఉన్నాను నేను విన్నాను నేను ఆదుకుంటాను అని అన్న మాట నిలబెట్టుకున్నాడని అవ్వ తాతలను ఇంటి నుంచి బయటికి రాకుండా సూర్యోదయానికి ముందే అవ్వ తాతల తలుపు తట్టి వారికి పెన్షన్ అందజేసే కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి వాలంటీర్ వ్యవస్థకే గర్వకారణంగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లకు సేవా వజ్ర 45 వేల రూపాయలు సేవారత్న 30 రూపాయలు సేవా మిత్రా 15 వేల రూపాయలు అందజేస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారని అన్నారు. ఆలూరు మండలంలో సేవా వజ్ర ద్వారా హెబ్బటం సురేష్ కు 45 వేల రూపాయలు, సేవా రత్న పథకం ద్వారా పూల హరీష్, నాగవేణి, ఉస్మాన్ ఘనీ 30 వేల రూపాయలు, సేవా మిత్ర ద్వారా మొలగవల్లి కొట్టాల శ్రావణ రాజు, భాస్కర్, వీరేష్, ఆలూరు అహ్మద్ తదితరులకు 15 వేల రూపాయలు కానుకఅందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు వైసీపీ నాయకులు సొసైటీ డైరెక్టర్ అరికెర వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ చిన్న ఈరన్న, కో కన్వీనర్ అరికెర వీరేష్, ఎంపీటీసీలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# చింతలపూడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సొంగ రోషన్



చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా సొంగ. రోషన్ కుమార్ ను టిడిపి అధిష్టానం ప్రకటించింది. టిడిపికి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు వస్తారనే ఊహాగానాలకు తెరపడింది. గత కొన్ని సంవత్సరాలుగా చింతలపూడి నియోజకవర్గంలో సొంగ.రోషన్ కుమార్ మిషన్ హెూప్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ భరోసా ఇస్తూ తెలుగుదేశం పార్టీలో కష్టపడుతూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని టిడిపి పార్టీలో గుర్తింపు పొందారు.ముఖ్యంగా కరోనా సమయంలో రోషన్ కుమార్ చేసిన సేవలు మరువలేనివి. మిషన్ హెూప్ టీం ద్వారా నిత్యావసర సం-కులు, మందులు ఆక్సిజన్,అందించి ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టారు రోషన్ కుమార్. కరోనా సమయంలో జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రైవేటు పాఠశాలల టీచర్స్,ఆయాలు, ఆటో సోదరులు,మీడియా ప్రతినిధులకు కూడా ఆయన నిత్యావసర వస-వులే కాకుండా ఆర్థికంగా, ఆదుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయి.ఈ సందర్భంగా రోషన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను చింతలపూడి ఇన్చార్జ్ గా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి నాయకులు, కార్యకర్తలను కలుపుకుని అందరికీ అందుబాటులో ఉంటానని అన్నారు. ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే చింతలపూడిని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

# కోలాహలంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరం



వాస్తవ తెలంగాణ గుంటూరు ఫిబ్రవరి 21: అ, ఆ.. అం, అః ల మధ్య తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి నేతృత్వంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో బుధవారం అత్యంత కోలాహలంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగు రచనా రంగంలో లబ్ధ ప్రతిష్టులైన 18 మందికి పురస్కార ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుంచి ' డి లిట్ ' పట్టా పొందిన లక్ష్మీపార్వతికి ఘన సత్కారం జరిగింది. అలాగే ముఖ్య అతిథి రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణును ఘనంగా సత్కరించారు. సత్కార గ్రహీతలలో జర్నలిస్టులు ఎ బ్రహ్మయ్య, వైవి రమణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ కులపతి ఆచార్య పి రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి కరుణ, సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు, అకాడమీ సంచాలకులు వి రామకృష్ణ, తెలుగు జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ కు పటిష్ట ఏర్పాట్లు






## - జిల్లా కలెక్టర్ హరినారాయణన్.

నెల్లూరు, ఫిబ్రవరి 22(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) :జిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పటిష్టంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస-్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నతాధి అధికారులకు వివరించారు. గురువారం విద్యాశాఖా మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ విద్య కమీషనర్ సెక్రటేరియట్ నుండి 10 వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా నెల్లూరు కలెక్టరేట్ నుండి కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ పై సంభందిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి, ఆదేశాలు ఇచ్చామని వివరించారు. జిల్లా లో 81 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఇంటర్మీడియట్ లో 52,076 మంది పరీక్షలు రాయవలసి వుందని ,4 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పరీక్షా కేంద్రాలలో వసతులు పరిశీలించ డానికి మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశామని , అన్ని పరీక్షా కేంద్రాల్లోవిద్యుత్ , త్రాగునీరు, ఫర్నీచర్ ఉన్నాయో లేవో సర్టిఫికేట్లు వారు జారీ చేశారన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయనున్నా మన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా ఆదేశాలు ఇచ్చామన్నారు పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలని, ఇతర వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు.. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది తో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షల సమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సౌకర్యవంతగా పరీక్షలకు ఒక గంట ముందు గానే వెళ్ళే విధంగా బస్సులను ఏర్పాటు చేయడానికి పరీక్షా కేంద్రాల జాబితా అందజేశా మన్నారు . . టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చర్యలు.పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ప్రశ్నా పత్రం మీద %ు=% కోడ్ ఉంటుందని, ఆ %ు=% కోడ్ లో విద్యార్థి హాల్ టికెట్ నెంబర్, సెంటర్, స్కూల్ పేరు ఉంటాయని, ఆ పేపర్ ఎవరి దగ్గర నుండి లీక్ అయింది , ఏ సెంటర్లో ,ఎవరి దగ్గరి నుండి లీక్ అయిందో తెలిసిపోతుందని అన్నారు. అందువల్ల ఎవరూ పేపర్ లీక్ చేయడం గాని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడవద్దని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో %=×ూ% శ్రీనివాసులు,%ణజూ% రామారావు , వొకేషనల్ విద్యా అధికారి వర ప్రసాద్,%ణవీనూ% పెంచలయ్య డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ %ాజు% విజయన్,ఆర్టీసీ %ణఎవీ% చిరంజీవి ,పోస్టల్ అధికారి రాజేష్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ శర్మద, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది టిడిపి జనసేన ప్రభుత్వమే



చింతలపూడి టిడిపి కన్వీనర్ సొంగ. రోషన్ కుమార్ :చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చింతలపూడి టీడిపి ఇంచార్జ్ గా నియమించిన తర్వాత మొట్టమొదటిసారిగా చింతలపూడిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన సొంగా రోషన్ కుమార్ కి ఘన స్వాగతం పలికిన చింతలపూడి తెలుగుదేశం పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ సొంగా. రోషన్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయాలకు కొత్తగానీ, ప్రజాసేవకు కొత్త కాదని, ఎంతోకాలంగా ప్రజలకు మిషన్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, నారా. చంద్రబాబునాయుడు , పవన్ కళ్యాణ్ నన్ను ఇన్చార్జిగా నియామకం చేయడం సంతోషమని, నియోజకవర్గ అభివృద్ధే తన ముఖ్య ధ్యేయమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు.అధికారం లేకుండానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి ఇంట్లో కుటుంబ సభ్యుడిగా ఉండి జీవనోపాధి కల్పించడానికి కృషిచేసి, మెట్ట ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి తన సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.ముఖ్యంగా నేటి సమాజంలో మీడియా మిత్రుల పాత్ర ఎంతో కీలకమని, మీడియా మిత్రులందరూ సహకరించాలని ప్రత్యేకంగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ,మండల అధ్యక్షులు మాటూరు వెంకటరామయ్య,మాజీ జెడ్పీటీసీ చల్లమ్మ, నగర పంచాయతీ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు ,నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, ఐటిడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్, ప్రగడవరం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర రెడ్డి, మాజీ ఎంపీటీసీ కనుమత రెడ్డి. రాజారెడ్డి,జిల్లా రైతు కార్యదర్శి కొత్తపూడి శేషగిరిరావు, ఆది జగన్,నాయకులు మానేపల్లి. రాజారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.బి

# గృహజ్యోతి, రూ.500 సిలిండర్ పథకాలకు సన్నాహాలు చేయండి.. అధికారులకు సీఎం ఆదేశం




గృహ జ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు వెంటనే సన్నాహాలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 27, లేదంటే 29న పథకాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులందరికీ లబ్ధి జరిగేలా చూడాలని సూచించారు. సచివాలయంలో సీఎం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి కేబినెట్ సబ్ కమిటీతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీల్లో గృహజ్యోతి, గ్యాస్ సిలిండర్ల పథకాల అమలకు ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధివిధానాలపై చర్చించారు. అర్హులందరికీ రూ.500కు గ్యాస్ సిలిండర్ అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని నేరుగా లబ్ధిదారుల ఖాతాకు బదిలీ చేయాలా..? ఏజెన్సీకి చెల్లించాలా?.. అందుకు ఎదురయ్యే సాధ్యాసాధ్యాలపై ఆర్థిక, పౌరసరఫరాల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎలాగైన లబ్ధిదారులకు రూ.500 సిలిండర్ ఇచ్చేలా చూడాలన్నారు. అవసరమైతే గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసే ఏజెన్సీలతో చర్చలు జరుపాలని సూచించారు. ప్రభుత్వం తరఫున చెల్లించాల్సిన సబ్సిడీ నిధులను వెంటవెంటనే చెల్లించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. తెల్ల రేషన్ కార్డు ఉండి.. 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్‌ను వినియోగించే వారికి పథకం వర్తింజేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. మార్చి మొదటి వారం నుంచి బిల్లు జారీ చేసేసమయంలో అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలని సూచించారు.

# వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్

## సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న మగ్ధూమ్.



గూడూరు వాస్తవ తెలంగాణ : వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మగ్దూమ్ మొహిద్దీన్ ను ఆ పార్టీ అధినేతలు ఎంపిక చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కు నిస్వార్ధ సేవలందిస్తున్న మగ్దూమ్ మొహిద్దీన్ కు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మైనారిటీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమించడం పట్ల మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం మగ్దూమ్ స్థానిక విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగనన్నకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ భాయ్ కి, నియోజకవర్గ సమన్వయ కర్త మేరిగ మురళీధర్ కి, వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ వి. ఖాదర్ బాషాకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ఇంకా ఎక్కువగా కృషి చేస్తానని తెలిపారు. మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపికవడంతో వైసీపీ నాయకులు, మైనారిటీలు, స్నేహితులు, సన్నిహితులు అభినందనల జల్లులు కురిపిస్తున్నారు.

# ఉదయగిరిలో ఊపందుకున్న పుచ్చకాయల వ్యాపారం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలో పుచ్చకాయల వ్యాపారం ఊపందుకుంది మూడు రోజులుగా ఎండలు ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదవుతున్న తరుణంలో దీని భారీ నుండి ఉపశమనం కోసం ఉదయగిరి ప్రజలు పుచ్చకాయలు కీర దోసకాయలు వైపు చూస్తున్నారు ప్రతినెల వేసవిలో ఇక్కడకు పుచ్చకాయలు భారీగా తెస్తారు రాబోయే రోజుల్లో ఈ కాయలకు మంచి డిమాండ్ ఉందని వ్యాపారస్తులు అంటున్నారు



# సమన్వయంతో పనిచేయాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడి ఆయాలు కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ మంచి పేరు తేవాలని సిడిపిఓ పచ్చవ లావణ్య కోరారు పట్నంలోని శ్రీ శక్తి భవనంలో గురువారం ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు ఆయాలు రోజు ఇంటికి వెళ్లి చిన్నారులను కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకురావాలని సూచించారు ఈ విషయంలో బాధ్యతగా పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు

# వేమిరెడ్డితో టిడిపి అగ్రనేతల భేటీ

**తెలుగుదేశంలో చేరేందుకు విపిఆర్ అంగీకారం**

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆపార్టీ సీనియర్ నేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో అంగీకరించినట్లు






తెలిసింది. ఇవాళ టిడిపి నేతల బృందం నెల్లూరులోని వేమిరెడ్డి





నివాసానానికి వెళ్లింది. బృందంలోని నేతలు ఆయనతో సుమారు 3 గంటల పాటూ చర్చలు జరిపారు. మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ, తాళ్లపాక రమేష్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, గూడూరు మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కందుకూరు టిడిపి ఇంఛార్జ్ ఇంటూరు నాగేశ్వర రావు, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాలేపాటి సుబ్బానాయుడు తదితరులు వేమిరెడ్డితో సుదీర్ఘ మంతనాలు జరిపారు. వేమిరెడ్డిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. అక్కడి నుండే నేతలు చంద్రబాబుతో ఫోన్ లో మాట్లాడారు. అంతా సాఫీగా చర్చలు ముగిశాయి. చర్చల అనంతరం మాజీ మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తాము వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో భేటీ అయ్యామని, తెలుగుదేశంలోకి ఆహ్వానించగా ఆయన అంగీకరించారన్నారు. త్వ-రలో వేమిరెడ్డి టిడిపిలో చేరతారని న్నారాయణ చెప్పారు

# తెలుగుదేశం కార్యకర్త మరణిస్తే కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం




ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల కేంద్రములోని మార్కెట్ వీధికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముచ్చుల సురేష్ తండ్రిగారైన ముచ్చుల సుబ్బరాయుడు మరణించిన విషయమును స్థానిక నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన కాకర్ల సురేష్ స్థానిక నాయకులు మరియు ట్రస్టు సభ్యుల ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించటం జరిగినది. ఈ కార్యక్రమంలో పులి సందాని, షేక్ మాభాషా, ఉప్పుటూరి వెంకటయ్య మరియు ట్రస్టు సభ్యులు కిరణ్, జల్సా యాదవ్, హరీష్ యాదవ్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.




| MATCH | DATE | DAY | TIME (PM) | VENUE |
|---|---|---|---|---|
| CSK v RCB | 22MAR | FRI | 6:30 | CHENNAI |
| PBKS v DC | 23MAR | SAT | 2:30 | MOHALI |
| KKR v SRH | 23MAR | SAT | 6:30 | KOLKATA |
| RR v LSG | 24MAR | SUN | 2:30 | JAIPUR |
| GT v MI | 24MAR | SUN | 6:30 | AHMEDABAD |
| RCB v PBKS | 25MAR | MON | 6:30 | BENGALURU |
| CSK v GT | 26MAR | TUE | 6:30 | CHENNAI |
| SRH v MI | 27MAR | WED | 6:30 | HYDERABAD |
| RR v DC | 28MAR | THU | 6:30 | JAIPUR |
| RCB v KKR | 29MAR | FRI | 6:30 | BENGALURU |
| LSG v PBKS | 30MAR | SAT | 6:30 | LUCKNOW |
| GT v SRH | 31MAR | SUN | 2:30 | AHMEDABAD |
| DC v CSK | 31MAR | SUN | 6:30 | VIZAG |
| MI v RR | 1APR | MON | 6:30 | MUMBAI |
| RCB v LSG | 2APR | TUE | 6:30 | BENGALURU |
| DC v KKR | 3APR | WED | 6:30 | VIZAG |
| GT v PBKS | 4APR | THU | 6:30 | AHMEDABAD |
| SRH v CSK | 5APR | FRI | 6:30 | HYDERABAD |
| RR v RCB | 6APR | SAT | 6:30 | JAIPUR |
| MI v DC | 7APR | SUN | 2:30 | MUMBAI |
| LSG v GT | 7APR | SUN | 6:30 | LUCKNOW |

# ఐపీఎల్- 17 షెడ్యూల్ విడుదల..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ -17వ సీజన్ హంగామా మొదలైంది. క్రికెట్ అభిమానుల ఎదురుచూపులతో పాటు ఉత్కంఠకూ తెరదించుతూ భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఈ సీజన్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. దేశంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 17వ సీజన్‌లో 17 రోజుల షెడ్యూల్ (21 మ్యాచ్‌లు) ను మా-త్రమే బీసీసీఐ ప్రకటించింది. మార్చి 22 నుంచి చెన్నై వేదికగా మొదలుకాబోయే ఈ క్యాష్ రిచ్ లీగ్‌లో తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్.. ఇంతవరకూ ట్రోఫీ గెలవని జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగనుంది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ అనంతరం ఐపీఎల్ %--% 17 సీజన్ ఫుల్ షెడ్యూల్ వచ్చే అవకాశముంది.మార్చి 22న సీఎస్కే %--% ఆర్సీబీ మధ్య జరుగబోయే తొలి మ్యాచ్ తర్వాత శనివారం డబుల్ హెడర్ మొదలవనుంది. పంజాబ్ సూపర్ కింగ్స్.. ఢిల్లీ క్యాపిటల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ %--% సన్ రైజర్స్ హైదరాబాద్ లు తలపడతాయి. మార్చి 22 నుంచి ఏప్రిల్ 7 దాకా 17 రోజుల పాటు 21 మ్యాచ్‌లకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ కింది విధంగా ఉంది.

# అరపూట విధులు పూర్తి వేతనాలు

**నెల్లూరు లో నివాసం ఉదయగిరి లో ఉద్యోగం అల్లాడుతున్న జనం**

ఉదయగిరి ఫిబ్రవరి 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా నిర్ణీత సమయం పాటు పనిచేస్తారు వేతనం కూడా పూర్తిగా తీసుకుంటారు.కానీ ఉదయగిరిలో అధికారులు మాత్రం సగం పూట మాత్రమే పనిచేస్తారు వేతనాలు మాత్రం పూర్తిగా తీసుకుంటారు. నెల్లూరులో నివాసం ఉంటారు ఉదయగిరిలో ఉద్యోగం చేస్తారు. ఇద్దరు మహిళా అధికారుల పోకడతో జనం అల్లాడుతున్నారు. ఈ అధికారుల వింత పోకడ పై అధికారులు కూడా స్పందించకపోవడం విడ్డూరంగా అనిపిస్తుంది. వివరాల్లోకి వెళితే ఉదయగిరి సబ్ రిజిస్టార్ అధికారి నెల్లూరు నుంచి ప్రతి రోజు దగ్గరికి తమ విధుల కోసం కార్యాలయానికి వస్తారు. ఆమె వచ్చి సీటులో కూర్చునేటప్పటికీ సమయం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలు అవుతుంది. అప్పటివరకు రిజిస్ట్రేషన్ ల కోసం వివాహ రిజిస్ట్రేషన్ ల కోసం, బీసీల కోసం ఇతర కార్యాలయ మీకు సంబంధించిన పని ఏదైనా సరే ఎదురుచూడాల్సిందే వేచి ఉండాల్సిందే! తీరా అధికారి వచ్చి సీటులో కూర్చున్న తర్వాత చిన్నపాటి సాంకేతిక సమస్యలు ఏర్పడితే ఆ రోజుకి రిజిస్ట్రేషన్ ఆపుకోవాల్సిందే. రిజిస్ట్రేషన్ ల కోసం వచ్చిన వారు ఈ మధ్యకాలంలో నిర్ణీత సమయంలో తమ రిజిస్ట్రేషన్ లో జరగలేదని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. మరొక అధికారి ఉదయగిరి ప్రాంతీయ ఖజానాధికారి ఈమెకు కావలి లో నివాసం ఉంటూ ఉదయగిరిలో ఉద్యోగం చేస్తున్నారు. ఈమె కార్యాలయానికి రాక ఉదయం 11:45 అయితే బయలుదేరి వెళ్ళేది మాత్రం మూడు గంటల 40 నిమిషాలకు. ఎందుకంటే ఆ సమయంలో సాయంత్రం పూట వెళ్లేందుకు ఆమెకు బస్సు ఉంటుంది కాబట్టి. ఈమె కోసం వృద్ధులు పెన్షన్ దారులు ఉపాధ్యాయులు పైగాపులు కాయక తప్పడం లేదు. ప్రభుత్వ ఉద్యోగి పని చేసే చోటనే నివాసం ఉండాలన్న



నిబంధన ఉన్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ప్రభుత్వం ఇస్తున్న హెచ్ఆర్ఏలు దిగమింగుతూ ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్న ఈ అధికారులపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీ తరంగా ఉంటూ సకాలంలో వారి పనులు పూర్తి చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది. ఎవరు కార్యాలయానికి వచ్చినా ఒక రోజు తమ పనిని వాయిదా వేసుకుని రావాల్సిన పరిస్థితి ఉంటుంది. నిర్ణీత సమయంలో పని పూర్తి చేసి పంపిస్తే ప్రజలు అధికారిని ఎంతో ప్రేమిస్తారు గౌరవిస్తారు. కానీ వీరు తమ సొంత కార్యాలయాలకు వస్తున్నట్లుగా ఎక్కడో 100 కిలోమీటర్ల దూరంలో నివాసం ఉంటూ ఉదయగిరిలో ఉద్యోగాలు నిర్వహిస్తున్నారు. అరపూట పనిచేస్తూ పూర్తి సమయానికి వేతనాలు గుచ్చుకుంటూ ప్రభుత్వాన్ని సైతం మోసం చేస్తున్నారు. ఈ అధికారులపై ఉన్నత అధికారులు దృష్టి సారించి పనిచేసే చోటనే నివాసం ఉండాలన్న నిబంధనను కచ్చితంగా అమలు జరిగేలా చూడాలని ఉదయగిరి ప్రాంత ప్రజలకు కోరుతున్నారు.

# ఉదయగిరిలో వైద్య సేవలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి సచివాలయం ఒకటి పరిధిలో గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ శివకల్పన ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె 45 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు గర్భిణీలకు వైద్య సలహాలు అందించారు చేయించుకోవాలని చూసించారు 104,108, తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలను వినియోగించుకోవాలని



# పల్స్ పోలియో కార్యక్రమం పై శిక్షణ తరగతులు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోని ఆరోగ్య వైద్యశాల నందు గురువారం మార్చి 3 వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం పై ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలకు గండిపాలెం వైద్యాధికారులు డాక్టర్ శివ కల్పన మరియు వినీత శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చేనెల 3 4 5 తేదీలలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు మొదటి రోజు బూతు కార్యక్రమము రెండవ రోజు గృహ సందర్శనలు చేయడం జరుగుతుందని తెలిపారు మండలం మొత్తం మీద 0-5 ఇయర్స్ చిన్నారులు 3451 మందికి 52 పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయుటకు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలియజేశారు మండలం మొత్తం ఐదు రూట్ లగా విభజించి ఐదు మంది పర్యవేక్షకులను నియమించామని తెలియజేశారు. ఉపాధ్యాయులకు అంగన్వాడీ టీచర్లకు 24వ తేదీ 10 గంటలకు స్త్రీ శిశు శక్తి భవన్ ఉదయగిరి నందు పల్స్ పోలియో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని



తెలిపారు ఈ శిక్షణకు మండల పరిధిలోని 48 మంది ఉపాధ్యాయులు 59 మంది అంగన్వాడి సిబ్బంది హాజరుకావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యాధికారి కలసిపాటి వెంకటసుబ్బయ్య, సి హెచ్ ఓ శివకుమారి పర్యవేక్షకులు అంకమ్మ చెన్నయ్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల ఇళ్ళలో పెద్ద మోసం నాసిరకంగా ఇళ్ల నిర్మాణాలు

**రాయి మీద రాయి పెట్టి పైన సిమెంట్ పూత**

ఉదయగిరి ఫిబ్రవరి 22 వాస్తవ తెలంగాణ ప్రతినిధి :నిరుపేదలకు ప్రభుత్వం నిర్మిస్తున్న పక్కా గృహాల్లో అతిపెద్ద మోసం చోటుచేసుకుంది. పదికాలాలపాటు ఉండవలసిన పేదల పక్కా గృహాలు అవినీతిపరుల చేతుల్లో పడి పది రోజులకే కూలిపోయే విధంగా నిర్మాణం జరుగుతున్నాయి. మండల పరిధిలోని కొండయ్యపాలెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి లో జరుగుతున్న జగనన్న పక్క గృహాల నిర్మాణంలో అవినీతి చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.బేస్ మేట్ కు 10ఎం ఎం ఇనుము మాత్రమే వాడాల్సి ఉండగా అందుకు భిన్నంగా గుత్తేదారుడు 8 ఎంఎం ఇనుమును వాడుతున్నాడని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితం పనికి నిర్వహించిన నాణ్యత ప్రమాణాల శాఖ అధికారులు నిర్మాణం రాసినకంగా జరుగుతున్నట్లు గుర్తించి అధికారులకు ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను పాటించకుండా అందుబాటులో ఉన్న ఇసుక అక్కడే ఉన్న మట్టి వాడుతూ ఇటుకలు కూడా తనకు నచ్చినట్టు త-



యారు చేయించి వాడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది లబ్దిదారులు నాణ్యత సరిగా లేదంటూ ఒప్పందం విరమించుకున్న సందర్భాలు కూడా ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరపాలని లబ్ధిదారులు కోరుతున్నారు

# 2 ఏటీఎం సెంటరు లు, 4 ఇండ్లలో దొంగల బీభత్సం

కాలనీలలో సరిగా పెట్రోలింగ్ చేయడం లేదంటున్న కాలనీ వాసులు తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో ఇండియన్ ఎటిఎం సెంటర్లో గుర్తు తెలియని దొంగలు చొ రబడి ఏటీఎం లను పగులగొట్టారు. మరియు బుధవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఒకటవ వార్డులోని జక్కాపురం నాగరాజు, జక్కాపురం సత్తయ్య, గాజుల పుష్పమ్మ, మరియు వీరి యజమాని ఇంట్లో తాళాలు పగలగొట్టి బీభత్స%శీ%




సృష్టించారు. పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న ఒక ముస్లిం గృహంలోకి చొరబడి తాళం పగులు కొట్టారు. అయితే చోరీకి పాల్పడిన గృహాలలో ఒకరి ఇంట్లో రెండు తులాల బంగారం, వెండినీ దోచుకెల్లారని పోలీసులు తెలిపారు, అయితే ఇది ఇలా ఉంటే ఒక



నెలలో రెండు నుండి మూడు సార్లు దొంగలు చోరీలకు పాల్పడుతూ ఉంటే పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నట్టు అని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు దొంగలు దొంగతనాలకు పాల్పడుతూ ధన నష్టాన్ని ఆస్తి నష్టాన్ని చేస్తున్న దొంగలను పట్టుకోకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్న తూప్రాన్ మున్సిపల్ ప్రజలు.. తక్షణమే రాత్రి వేళల్లో కట్టుదిట్టమైన గస్తిని ఏర్పాటు చేసి త్వరలో చోరీలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకొని ప్రజలకు భరోసా కల్పించాలని వారు వాపోతున్నారు. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం తో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేపట్టినట్టు సిఐ కృష్ణ తెలిపారు, ఎస్ఐ శివానందం , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# వేమిరెడ్డిని కలిసిన ఉదయగిరి ప్రాంత వైసిపి నేతలు

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గురువారం నెల్లూరులోని ఆయన కార్యాలయంలో ఉదయగిరి వరికుంటపాడు సీతారాంపురం మండలాలకు చెందిన వైసీపీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు వారు మండలాలలోని తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు ఆయనను కలిసిన వారిలో వరికుంటపాడు జడ్పిటిసి ఆర్ నాగేంద్ర ఉదయగిరి మాజీ ఎంపీపీ సిహెచ్ సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు బి శ్రీనివాసులు సీతారాంపురం మాజీ ఎంపీపీ ఉదయగిరి మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరు హరి ఎల్సీ రమణారెడ్డి అబ్రహం తదితరులు పాల్గొన్నారు



# శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామంలో కెమికల్ ఫ్యాక్టరీ వద్దు... అశోక్ సాదుల

శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:మెదక్ జిల్లా శివ్వంపేట మండలం లోని ఉసిరికపల్లి గ్రామ పరిధిలో కొత్తగా ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ అనే కెమికల్ పరిశ్రమ ఏర్పాటుకు నిర్మాణ పనులు జరుగుతున్నాయని భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు అశోక్ సాదుల అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ ఫ్యాక్టరీకి గ్రామపంచాయతీ నుంచి అలాగే హెచ్ఎండిఏ నుంచి అనుమతులు రాకుండానే పరిశ్రమను నిర్మిస్తున్నారు. ఈ కెమికల్ పరిశ్రమ ఏర్పాటు వల్ల ఉసిరికపల్లి గ్రామంలో ప్రజలు, పశువులు, పంట పొలాలు, బోరు బావులు, భూగర్భ జలాలు, చెరువులు, కుంటలలో నీరు, గాలి కలుషితమయ్యే అవకాశం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ఉన్న నవాబ్ పేట గ్రామాన్ని ఉదాహరణకు తీసుకున్నట్లయితే గ్రామంలో రసాయన పరిశ్రమల వల్ల గ్రామ ప్రజలకు ఎంత ఇబ్బంది కలుగుతుందో మనకు తెలిసిన విషయమే. మా గ్రామంలో ఈ కంపెనీ ఏర్పాటు అయితే కాలుష్య సమస్యలు తలెత్తుతాయని ప్రజలు రోగాల బారిన పడతారన్నారు. ఇప్పటికే మా గ్రామ శివారులో పెద్ద పెద్ద క్రషర్ మిషన్లు ఏర్పాటు చేశారని వాటి శబ్దాల వల్ల ప్రశాంతంగా నిద్ర పోలేకపోతున్నామన్నారు. అలాగే ఇటీవలే ఆరుగొండ ఇన్ఫ్రాటేక్ ప్రైవేట్ లిమిటెడ్ బ్రిక్స్ కంపెనీ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో నుంచి కలుషితమైన నీరు వచ్చి గ్రామ చెరువులో పడుతున్నాయని తెలిపారు, ఇలా మా ఉసిరిక పల్లి గ్రామంలో ఉన్న



కంపెనీల వల్ల, కెమికల్ ఫ్యాక్టరీ వల్ల భారీ ఎత్తున గ్రామ ప్రజలు రోగాల బారిన పడతారని తెలియజేశారు. గతంలో అశోక్ సాదుల కలెక్టర్ కి, కాలుష్య నియంత్రణ అధికారి కి, హెచ్ఎండిఎ అధికారులకు ఫిర్యాదు చేశానని తెలియజేశారు. కావున కలెక్టర్ , కాలుష్య నియంత్రణ అధికారులు, మా గ్రామ ప్రజల యందు దయ తలచి ఈ కంపెనీల పైన తగిన చర్యలు తీసుకోనీ మూసి వేయగలరని కోరారు. లేనియెడల గ్రామ ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలియజేశారు..

## ఫిబ్రవరి ఇరవై మూడు న ఇంద్రజాలికుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మేజిక్ రాజా

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ప్రపంచ ప్రఖ్యాత భారతీయ ఇంద్రజాలికులు, పద్మశ్రీ పిసి సర్కార్(సీనియర్) జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతియేటా ఒకచోట ఫిబ్రవరి 23న ఇంద్రజాలికుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మేజిక్ రాజా, అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యస్.మల్లేశం, యతిరాజ్ కాస ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా ఈ సంవత్సరం పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ సౌజన్యంతో జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో వేడుకలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. పలువురి ఇంద్రజాల ప్రదర్శనలతోపాటు సీనియర్ మెజీషియన్లకు సత్కారం చేయనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలలో వరంగల్ జిల్లాకు చెందిన మెజీషియన్లు కూడా పలువురు హాజరుకానున్నారని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇంద్రజాలికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## అవకాశాలను అందిపుచ్చుకోండి



'హవానా' ప్రారంభోత్సవంలో పిలుపునిచ్చిన బీఎస్ఎన్ఎ ఎన్ జీఎం రాజేశ్వరి



పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:టెలి కమ్యూనికేషన్స్ రంగంలో 5జీ సాంకేతికతను అనులు చేస్తున్న ప్రస్తుత తరుణంలో స్టార్టప్లను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని వర్ధమాన ఇంజనీర్లకు సంగారెడ్డిలోని భారతీయ సంచార బిగం (బీఎస్ఎన్ఎల్) ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ డి.రాజరాజేశ్వర పిలుపునిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈఆర్సీఈ విభాగం అధ్వర్యంలో 'హవానా' పేరిట నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సాంకేతికోత్సవాన్ని గురువారం జ్యోతి ప్రజ్వలనతో ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్లో తన ఇరవై ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం, అందులో సాంకేతిక పరిజ్ఞానం ఎదిగిన తీరును రాజేశ్వరి వివరించారు.సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేది ఇంజనీర్లని ఎటిఐ బ్యాట్స్ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి గంగాధర్ గుడే అన్నారు. మనదేశం నుంచి వస్తున్న ఆవిష్కరణలు, వ్యవస్థాపకతను ఆయన బహుదా ప్రశంసించారు. ఈ రెండు రోజుల సాంకేతికోత్సవం విద్యార్థులలో మరిన్ని ఆలోచలను, సృజనాత్మకతను ప్రేరేపిస్తుందన్న విశ్వాసం వ్యక్తపరిచారు.సాంకేతికత యొక్క ఆవరణాత్మక అనుభవ ఆవశ్యకతను ఫీనిక్స్ గ్లోబల్ సహ వ్యవస్థాపకుడు ఆయుస్ గోస్వామి నొక్కి చెప్పారు. విభిన్న నెపుణ్యాలు, జ్ఞానాన్ని పొందడం ద్వారా విద్యార్థులు తమ పరిధులను విస్తృతం చేసుకోవాలని కోరారు. ఇంజనీరింగ్ రంగంలో మంచి భావ ప్రకటనా నె పుణ్యం, వ్యాపార చతురత అవసరమని స్పష్టీకరించారు.వచ్చే ఏడాది నుంచి దేశవ్యాప్తంగా విద్యార్థులను ఆహ్వానిస్తూ గీతమ్ లో పెద్దయెత్తున సాంకేతికోత్సవాన్ని నిర్వహించడానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు గీతం కోడ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి ప్రకటించారు. ఇటీవల భారత నౌకదళంతో గీతం అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకుందని, త్వరలో భారతీయ వాయుసేనతో కూడా అవగాహన ఒప్పందం, సంతకం చేయబోతున్నట్టు ఆయన తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఎలక్ట్రికల్ వెహికల్ టెక్నాలజీ, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి పలు



రంగాలలో కొత్త కోర్సులను గీతమ్ ప్రారంభించబోతున్నట్టు ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి చెప్పారు.'హవానా నిర్వాహకుడు ఎం.నరేష్ కుమార్ ఆర్థిక సౌజన్యం అందజేసిన, ఇందులో పాల్గొంటున్న విద్యార్థులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు రోజుల సాంకేతికోత్సవంలో రోబో రేస్, ఇ-స్పోర్ట్స్, హ్యాకథాన్ వంటి వివిధ సాంకేతిక పోటీలు నిర్వహిస్తున్నానున్నారు. ఇందులో దేశ నలుమూలలకు చెందిన 30 కళాశాలల నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు పాల్గొంటున్నట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, విద్యార్థి విభాగం జీ-ఎలక్ట్రా అధ్యక్ష ఉపాధ్యక్షులు పి.దీపక్, అమూల్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నిలయంగా సంగారెడ్డి జాతీయ రహదారి 161

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా నుండి నాందేడ్ అకోలా 161 వ జాతీయ రహదారి రక్తముడుతుంది. గత మూడు నెలలుగా సుమారు 60 ప్రమాదాలు జరిగాయి. 70 మందికి గాయాల పాలయ్యారు. 14 మంది మృతి చెందారు. రూ. 3170 కోట్లతో 140 కిలోమీటర్ల మేర ఈ రోడ్డు విస్తరించి ఉంది. అయితే సర్వీస్ రోడ్లను గుర్తించేలా సూచికలు లేవు. పది కిలోమీటర్లు వెనక్కు వెళ్లి రావాల్సి వస్తుంది. యూటర్న్లు బదులు అండర్ పాసులు నిర్మిస్తే ప్రమాదంలో నివారించవచ్చు. కొన్ని ఊర్లలో మాత్రం అండర్ క్రాస్ బ్రిడ్జిలు కూడా లేవు ఉదాహరణకు బుడగుంటపల్లి టేక్మాల్ మండల్ అండర్ ప్రోస్ బ్రిడ్జి లేదు సర్వీస్ రోడ్డు లేదు. అలాగే సగంపేట పోతుంటే నిర్మిస్తే ప్రమాదాలు తగ్గుతాయి. అలాగే సంగుపేట నుండి. నేరడగుంట వరకు ఒక్క యూటర్న్ కూడా లేదు. ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అందుకు వండర్పాసులు గాని యూటర్న్ గాని జాతీయ రోడ్డు రవాణా సంస్థ ఎలాంటి వారు ఈ తప్పుడు తవులతో.



చాలామంది ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారు గవర్నమెంట్ కు విజ్ఞప్తి చేయడం ఏమనగా ఇలాంటి పనులను వేగవంతం చేసి తొందరగా పూర్తిచేస్తే బాగుంటుందని కోరుకుంటున్నారు.


## ఇద్దరు యువకుల నుండి రు.45,000/- విలువగల 3 గ్రాముల ఏం డీ ఏం ఏ డ్రగ్ మరియు గంజాయి ని పట్టుకున్న బాలానగర్ ఎస్ఓటి పోలీసులు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :బుధవారం రాత్రి ఎస్ ఓ టి కి అందిన సమాచారం ప్రకారం, ఎస్ ఓ టి మేడ్చల్ టీమ్ బాలానగర్ L&O పోలీసులతో కలిసి ఐడీపీల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువకుల నుండి 3 గ్రాముల ఏం డీ ఏం ఏ డ్రగ్ ను మరియు 3 ప్యాకెట్స్ (22 గ్రామ్స్) గంజాయి ని పట్టుకున్నారు. నిందితులు యువకులను, విద్యార్థులను టార్గెట్ గా చేసుకుని అమ్మటానికి ప్రయత్నిస్తున్నారు. దీని విలువ రు.45,000/-. బాలానగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సహకారం అందించాలి.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా సి ఎస్ ఆర్ కింద నిధులు అందించి జిల్లా అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు సహకారం అందించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సంగారెడ్డి లోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు ఆమె మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా భావించి సిఎస్ఆర్ నిధులు అందించాలని కోరారు. ఈ నిధులు విద్య, వైద్య రంగానికి కేటాయిస్తామని చెప్పారు ఈ సమావేశంలో ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా పార్లమెంట్ ఎన్నికలకు అన్ని పార్టీలు సహకరించాలి




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రాబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రశాంతంగా జరగాయల అన్ని పార్టీలు సహకరించాలని ఆర్డీవో రవీంద్రారెడ్డి కోరారు. సంగారెడ్డి లోని తన కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఓటర్ జాబితాను రూపొందించినట్లు చెప్పారు రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను ఆర్డిఓకు వివరించారు. అలాంటప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేసి ఓటరు శాతానికి సహకరించాలని ఆర్డీవో కోరారు.

## సంగారెడ్డి జిల్లా కస్తూర్బాలో బాలికల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదివే బాలికల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. సమగ్ర శిక్షణ కార్యాలయంలో కస్తూర్బా అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు పాఠశాలలకు వైద్యాధికారులను పిలిపించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా బాలికల అభివృద్ధి అధికారి సుప్రియ, కస్తూర్బా ప్రత్యేక అధికారులు అందరూ పాల్గొన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదివే బాలికలకు జిల్లా ర్యాంకులు సాధించాలని మండలాలలో మండలం ర్యాంకులు సాధించాలని ఆయన కోరారు.



## సంగారెడ్డి జిల్లా సాహితి వెతల సేవలు అభినందనీయం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :పుస్తకాల ద్వారా సాహితివేత్తలు చేసిన సేవలు అభినందనీయమని ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు షరీఫ్ రచించిన శతకం షరీఫ్ మాట వెలుగు బాట, పుస్తకాన్ని సంగారెడ్డి లోని సెయింట్ ఆంథోని డిగ్రీ కళాశాలలో గురువారం ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ సాహిత్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేయాలని అవసరం ఉందని చెప్పారు కార్యక్రమంలో కవులు కళాకారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో రోడ్ల సమస్య లేకుండా చేస్తాలి నాయకుని రవికుమార్



వాస్తవ తెలంగాణ న్యూస్ పుల్కల్: ఎట్టకేలకు ఇసోజిపేట గ్రామంలో సిసి రోడ్డు కష్టాలు తీరనున్నాయి. గ్రామంలో సిసి రోడ్డు ముఖ్య ద్వారం పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి సహకారంతో ఆందోల్ శాసనసభ్యులు దామోదర్ రాజనర్సింహ నిధులు విడుదల చేయడంతో పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని గ్రామంలో సుమారు 230 కుటుంబాలు జీవిస్తున్నారు 25 ఏళ్లుగా ఈ సమస్య ఉంది గత ప్రభుత్వంలో సమస్య పరిష్కారానికి అనేక ప్రయత్నాలు చేసినా నిధులను కేటాయించలేదు తాజాగా నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించేందుకు ఇసోజిపేట గ్రామానికి 10 లక్షల రూపాయలు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ద్వారా నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం కాలనీలలో పనులు తొందరలో సాగుతాయని ఈ సందర్భంగా ఎం.పి.టి.సి నాయకుని రవికుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గ్రామంలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మంజూరు చేసిన నిధులు సరిపోకపోతే మరిన్ని నిధులను ఆందోల్ ఎమ్మెల్యే గారి నుండి వచ్చేలా కృషిచేసి రోడ్ల సమస్య లేకుండా చూస్తానని ఎం.పీ.టీ.సీ నాయకుని రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు.

# కాంతి హైస్కూల్లో రోబోటిక్స్ క్యాంప్

**-ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ రాజగంగారం**



ఆర్మూర్ ఫిబ్రవరి 22 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని కాంతి హైస్కూల్ లో ఫిబ్రవరి 20 నుండి రోబోటిక్స్ క్యాంప్ నిర్వహించారు. గురువారం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ రాజగంగారం పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాజగంగారం మాట్లాడుతూ మారుతున్న కాలం మరియు ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా పిల్లలకు ఎంతో ఉపయోగపడే ఇటువంటి కార్యక్రమం చేపట్టడం హర్షనీయమని, భవిష్యత్తు రోబోటిక్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన ఆధారపడి ఉ



ంటుందని, పిల్లలు చిన్న వయసులోనే ఇవన్నీ నేర్చుకుని వాటిని ప్రదర్శించడం చాలా ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఇటువంటి అవకాశాన్ని కలగజేసి, హరిణి ప్రోత్సహించిన కాంతి హై స్కూల్ ఫౌండర్ కరెస్పాండెంట్ కాంతి గంగారెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది పొడవునా ఎన్నో కార్యక్రమాలను చేపట్టామని, అదే క్రమంలో రోబోటిక్స్, కోడింగ్ మరియు టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 21వ శతాబ్దంలో కావలసిన అన్ని రకాల నైపుణ్యాలను పిల్లలలో పెంపొందించడానికి కాంతి హై స్కూల్ ఎల్లవేళలా ముందుంటుందని తెలిపారు. ఓమ్నిట్రిక్స్ ఇంటిగ్రేటెడ్ ల్యాబ్స్ నుండి ఉదయ్ గారు మరియు వారి టీం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా ఆర్మూర్ మండల్ సెక్రటరీ ప్రవీణ్ పవార్, ట్రెజరర్ వేణు, గౌరవాధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షుడు ప్రకాష్, సెయింట్ పాల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ కేథరిన్ పాల్, రోటరీ క్లబ్ ఆర్మూర్ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ, పాస్ట్ ప్రెసిడెంట్ రూపాలి మురళి, సిద్దుల గుట్ట ఆలయ కమిటీ మెంబర్ కిషన్ తదితరులు

## పలు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ రాజగంగారం





ఆర్మూర్ ఫిబ్రవరి, 22 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ పట్టణంలోని గురువారం రోజున ఎంఈఓ రాజగంగారం పెర్కిట్ ప్రైమరీ స్కూల్, కోటార్మూర్ ప్రైమరీ స్కూల్, చేపూర్ ప్రైమరీ స్కూల్, ప్రైమరీ స్కూల్ వడ్డెర కాలనీ పెర్కిట్ పాఠశాలలను తనిఖీ చేసి %జ% గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక చొరవతో బేసిక్ విద్యను అందించాలని, విద్యార్థుల తల్లి తల్లిదండ్రులు తో సమావేశం ఏర్పాటు చేసి పిల్లలను పాఠశాలకు రెగ్యులర్ గా పంపుమని చెప్పాలని .... ప్రధానోపాధ్యాయులకి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేయడం జరిగింది.

## బోగారం గ్రామానికి హైమాస్ట్ లైట్లు బహుకరణ

**వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని బోగారం గ్రామం వివేకానంద విగ్రహం సెంటర్లో గత కొన్ని సంవత్సరాలుగా వెలుగులు లేకుండా హైమాస్ట్ లైట్లు వృధాగా పడిఉండటంతో ప్రజల ఇబ్బందులు చూడలేక నేనున్న అని ముందుకు వచ్చినా వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ సుమారు రూ. 80,000/- రూపాయలు వెచించి నాలుగు హైమాస్ట్ లైట్లను బహుకరించారు. ఈ లైట్లను తానే స్వయంగా కొనుగోలు చేసి బిగింపజెసి బుదవారం సాయంత్రం స్విచ్ ఆన్ చేసి లైట్లు వెలిగించి ప్రారంభించారు. ప్రజల ఇబ్బందులు చూసి గ్రామానికి సహాయ సహకారాలు అందజేసిన సాయి కుమార్ గౌడ్ కి గ్రామస్తులు, యువకులు, ప్రశంసంచి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు రాజు, కూనూరు నరేష్ గౌడ్, గోగు మధు యాదవ్, జెల్ల శ్రీనివాస్, మేడి ఆంజనేయులు, బైకాని మల్లేష్,



ఎస్కే.మోహిన్, కడారి లక్ష్మణ్, శానగొండ గోపాల చారి, మేడి లింగస్వామి, నేరేటి మల్లేష్, రాపోలు, రాపోలు సాంబయ్య, మేడి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసంలో మసీదుల వద్ద కనీస వసతులు కల్పించలని వినతి పత్రం

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):-ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో అల్వాల్ సర్కిల్ కు చెందిన ముస్లిం సోదరులు,మతపెద్దలు మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ మాసం లో మసీదుల వద్ద కనీస వసతులు త్రాగు నీరు,పరిసరాల పరిశుభ్రత, రోడ్లు,ట్రాఫిక్,వీధి దీపాలు వంటి అంశాల పైన సౌకర్యాలు కల్పించలని వినతి పత్రం అందజేశారు.అందుకుగాను ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు



తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి177వ వర్ధంతి కార్యక్రమం.




కలికిరి, వాస్తవ తెలంగాణ :కలికిరి, ఫిబ్రవరి 22: అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం, కలికిరి ధరణి హెూటల్ సమీపంలో ప్రథమ స్వాతంత్ర సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి177వ వర్ధంతి కార్యక్రమం గురువారం రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి(సత్యారెడ్డి) ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు వారు మాట్లాడుతూ 1857నాటి మొదటి భారత స్వాతంత్ర యుద్ధానికి పదేళ్ల ముందే బ్రిటీష్ పాలకులు పై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు, రాయలసీమ బిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కొనియాడారు.ఆంగ్లేయుల దొరతనాన్ని ఎదురించి గెరిల్లా యుద్ధం చేసి బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించారని అన్నారు. సొంత బంధువులే కుట్ర చేసి బ్రిటిష్ వారికి ఉయ్యాలవాడ ను బ్రిటిష్ వారికి పట్టించారని, తర్వాత బ్రిటిష్ వారు 1857 ఫిబ్రవరి 22వ తేదీ ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని ఉరి తీయడం ద్వారా ఆయన వీరమరణం పొందాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఉయ్యాలవాడను ప్రథమ స్వాతంత్ర సమరయోధుడుగా గుర్తించి 2017 వ సంవత్సరంలో ఆయన చిత్రంతో పోస్టల్ స్టాంప్ విడుదల చేశారని అన్నారు.పై కార్యక్రమం లో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పులి సత్యనారాయణ రెడ్డి(సత్యారెడ్డి)తో పాటు నాయకులు ఆదినారాయణ రెడ్డి, లాయర్ రాంప్రసాద్ రెడ్డి,చింతపర్తి కే.జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ సహదేవ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, చింతపర్తి సర్పంచ్ శేష కుమార్ రెడ్డి, తాటిగుంటపల్లి మాజీ సర్పంచ్ తాతిరెడ్డి, సింగల్ విండో మాజీ అధ్యక్షులు ద్వారకనాథరెడ్డి, వెంకటరమణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, రాజారెడ్డి, ఎస్వీ యూనివర్సిటీ పాలకమండలి సలహా సభ్యుడు మరియు ప్రముఖ తెలుగు కవి వేంపల్లి అబ్దుల్ ఖాదర్, టిడిపి మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, గంగరాజు, బీసీ నాయకులు జనార్ధన గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి కాలనీ లో చెబుత్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి

వాస్తవ తెలంగాణ - సైదాబాద్ :ప్రతినిదిపిబ్రవరి 22:సింగరేణి కాలనీ లో చెబుత్రా కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరుతూ సింగరేణి కాలనీ సెడ్యుల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్వర్యంలో బుదవారం ముఖ్యమంత్రి కార్యాలయంలో, గవర్నర్ కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగిల్ల రమేష్ మాట్లాడుతూ సింగరేణి కాలనీలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతుందని అధికారులు, పాలకులు, పోలీసులు సైతం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి వేళలో రోడ్డుపై అక్రమంగా మద్యం వ్యాపారాలు నిర్వహిస్తూ అటుగా వెళ్లే బాటసారులపై సైతం దోపిడీలకు పాల్పడుతున్నారని దింతో స్థానిక బస్తి నివాసులు తీవ్ర ఆందోళన చెందుతున్నరన్నారు. ఈ బస్తిలో చెబుత్ర నిర్వహించి, ఎలాంటి అసంఘిక కార్యకలాపాలు జరుగకుండా చూడాలని కోరుతూ గతంలో కమిషనర్ కి, స్థానిక పోలీసులకు పిర్యాదు చేసినా కానీ ఫలితం లేకుండా పోయిందన్నారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందించి బస్తి ప్రజలకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సింగరేణి కాలనీ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘము ఉపాధ్యక్షుడు టీ డేవిడ్ పి మ్ రాజయ్య జే సుమన్ కోశాధికారి డి నర్సింగ్ ప్రధాన కార్యదర్శి గుడేటి శ్రీను, తదితరులు హాజరయ్యారు.



# పంచముఖి హనుమాన్ దేవాలయం, రామాలయం ప్రారంభోత్సవం

మేడిపల్లి - వాస్తవ తెలంగాణ: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్ రాయంచ కాలనీ యందు నూతనంగా నిర్మించిన పంచముఖి హనుమాన్ దేవాలయం, రామాలయం ప్రారంభోత్సవ వేడుకలలో మాజీ మంత్రివర్యులు, మేడ్చల్ శాసన సభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, కార్పొరేటర్ కొల్తూరి మహేష్ కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య,బచ్చ రాజు, నాయకులు లేతా కుల రఘుపతి రెడ్డి,బోడిగే కృష్ణ గౌడ్,ఆకుల సత్యనారాయణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు



# ఇందో ఓ డివైస్ డిజైన్ షాప్ ప్రారంభించిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి వాస్తవ తెలంగాణ:పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ కెనరా నగర్ కాలనీ శ్రీ లోగిల్లు రెసిడెన్సి నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఇండో - ఓ- వైస్ డిజైన్స్" షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు, కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు జావీద్ ఖాన్, కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఓబి/ఆర్.యు.బి పై ఓవర్స్ ల గురించి జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం

వాస్తవ తెలంగాణ న్యూస్ అల్వాల్ (జిహెచ్ఎంసి):-గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మల్కాజ్ గిరి నియోజక వర్గంలోని ఆర్ఓబి/ ఆర్.యు.బి పై ఓవర్స్ ల గురించి జిహెచ్ఎంసి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఇందులో ముఖ్యంగా వాజ్ పాయ్ నగర్,గౌతమ్ నగర్, బొల్లారం,సఫీల్ గూడా,అల్వాల్ లయోలా కళాశాల సమీపంలో,వెంకటాపురం, కాకతీయ నగర్,వినాయక్ నగర్,లలో ఆర్ఓబి/ఆర్.యు.బీల గురించి మరియు రామకృష్ణాపురం నూతన ఫ్లైఓవర్ ప్రతిపాదనల అధికారులలో చర్చించి పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి (ప్రాజెక్ట్స్) చీఫ్ ఇంజనీరింగ్ దేవానంద్,జిహెచ్ఎంసి (ప్రాజెక్ట్స్) నార్త్ ఈస్ట్ జోన్ సూపరిండెంట్ ఇంజనీర్ రవీందర్ రాజు,ఈ ఈ సురేష్,రాధికా,డి.ఈ



రామచందర్,సుదర్శన్,ఏ.ఈ సాయి కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, డోలి రమేష్,కాలనీ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి 26 మంది స్టాఫ్ నర్సులు



ఆర్మూర్ ఫిబ్రవరి 22 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ 100 పడకల ఆసుపత్రిలో ప్రజల అవసరాల నిమిత్తం, ప్రజారోగ్యం బాగుపడాలన్న సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి స్థానిక ఆర్మూర్ ఆసుపత్రి పరిస్థితులు, సిబ్బంది కొరతపై స్థానిక సమస్యలపై నివేదిక ఇవ్వడంతో సత్వరమే స్పందించిన ఆరోగ్య శాఖ మంత్రి 26 మంది నర్సింగ్ స్టాఫ్ ను నియమిస్తూ సంబంధిత శాఖ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని స్పందించి నర్సింగ్ స్టాఫ్ ను నియమించారు వైద్యుల కొరతపై కూడా త్వరలోనే నియామకాలను చేపడతామని ఆసుపత్రిలో ఉన్న ఇక్విప్మెంట్స్ పై ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించి పూర్తిస్థాయిలో 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి ధన్యవాదాలు తెలిపారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028